తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
09 మే 2026
పేజీలు : 8

# కిక్కిరిసిన బస్సులు

# అస్తవ్యస్తంగా సమయపాలన

## సిరికొండ రూట్‌లో ప్రయాణికుల తిప్పలు..

- భీంగల్ -సిరికొండ -నిజామాబాద్ బస్సుల్లో ప్రయాణికుల అవస్థలు
- సమయపాలన లేక ఇబ్బందులు..
- కిక్కిరిసిన బస్సుల్లో - నిల్చునే ప్రయాణమే గతి..
- గర్భిణీకి సీటిచ్చిన కండక్టర్‌పై ప్రశంసలు..



**సిరికొండ , మే 8 (జనంసాక్షి):** భీంగల్ నుండి నిజామాబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో రోజురోజుకూ పెరుగుతున్న రద్దీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ఒక బస్సులో రెండు బస్సుల ప్రయాణికులు ఎక్కుతున్న పరిస్థితి నెలకొనడంతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. బస్సుల్లో కూర్చోవడానికి సరిపడా సీట్లు లేక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు గంటల తరబడి నిల్చునే ప్రయాణం చేయాల్సి వస్తోంది. ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులు పూర్తిగా కిక్కిరిసి పోతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి బస్సులు రాకపోవడం, కొన్ని సర్వీసులను తగ్గించడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగినా, దానికి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. దీంతో పురుష ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిగతా 4లో



# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, రవాణా వాహనాలు అందుబాటులో ఉంచాలి
- రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ వేగంగా పూర్తి చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలి
- జిల్లాలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్,మే 08(జనంసాక్షి) :** జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం, కల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం, ఓదెల మండలంలోని పోత్కపల్లి, ఓదెల మండల కేంద్రం, సుల్తానాబాద్ మండలంలోని రేగడి మధికుంట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అలాగే సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలోని జై హనుమాన్ రైస్ మిల్, సాంబశివ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కనకమహాలక్ష్మి రైస్ మిల్, సుగ్లంపల్లి గ్రామంలోని లక్ష్మీ భవాని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాకు లోపలి పేజీలో




# పిల్లల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

### ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు

**ఎల్లారెడ్డిపేట, మే 08, (జనంసాక్షి) :** పిల్లల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడేపు వేణు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, డిఎల్ఎస్ఏ పి లక్ష్మణ్‌చారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడెపు వేణు మాట్లాడుతూ పిల్లల భద్రత, హక్కుల పరిరక్షణ, లైంగిక వైధింపుల నివారణ లక్ష్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (ఎన్ఏఎల్ఎస్ఏ) మార్గదర్శకాల మేరకు జాగృతి పథకం 2025 క్రింద సురక్షిత్ బచ్చన్, సురక్షిత్ భవిష్య కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు అన్నారు. బాలలపై లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే పోక్సో చట్టం 2012పై విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఎటువంటి భయాందోళనలకు గురైన వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సదస్సులో డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్ మల్లేశ్ యాదవ్, లోక్ అదాలత్ సభ్యులు గుర్రం ఆంజనేయులు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# జీడీకే.ఓసీపీ-5ను బంద్ చేయాలి



వార్తా లోపలి పేజీలో

# రాష్ట్రంలోనే కరీంనగర్ మార్కెట్ గా ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## రైతులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం:కరీంనగర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఆకుల నరసయ్య

**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రైతు సంక్షేమంలో దిక్సూచిగా నిలిచేలా కృషి చేస్తామని కరీంనగర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఆకుల నరసయ్య పేర్కొన్నారు. కరీంనగర్ మార్కెట్ యార్డులో శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులను రాజేందర్రావు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ... కరీంనగర్ మార్కెట్ యార్డ్ పరిధిలో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు తోపాటు మద్దతుగా కల్పించే విషయంలో రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవహరిస్తున్న నేపథ్యంలో రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 1991 వ సంవత్సరంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసిన వెలిచాల రాజేందర్ రావు సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. గొప్ప మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు తనతోపాటు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. తనతో పాటు డైరెక్టర్లంతా వ్యవసాయంపై చక్కని అవగాహన ఉందని రైతుల కష్టసుఖాలు అందరికీ తెలుసు అని తెలిపారు. రైతులకు సేవ చేసే గొప్ప బాధ్యతను ప్రభుత్వం అప్పగించిందని ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతుల సేవకే అంకితమై పని చేస్తామని పేర్కొన్నారు. ఒకవైపు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటూనే రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని ఆకుల నరసన్న తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించిన సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు



బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు విప్ లు ఎమ్మెల్యేలతో పాటు కరీంనగర్ కాంగ్రెస్ నేతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ తో పాటు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను వెలిచాల రాజేందర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల నర్మదా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలపై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు. ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ.కరీంనగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన గంగుల కమలాకర్ పైన జరిగిన దాడిని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన బండి సంజయ్ మొన్న చేసిన వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.కరీంనగర్ లో ప్రెస్ మీట్ నిర్వహిస్తున్న క్రమంలో బిజెపి గుండాలు చేసిన దాడిని హేయమైనదిగా. ప్రజాస్వామ్యంలో దాడులకు వీలు లేదని దీనిని మేధావులు ఖండించలని కోరుచున్నాము. 14 సంవత్సరాలు తెలంగాణ సాధన కొరకు జరిగిన పోరాట ఉద్యమంలో కేసీఆర్ గారి సారథ్యంలో చిన్న సంఘటన కూడా జరగలేదని గుర్తుంచుకోగలరాని విజ్ఞప్తి నిన్న కరీంనగర్ లో బిజెపి పార్టీ వైఖరిని ప్రజలందరూ గమనించాలని కోరుచున్నాము. దేవుని పేరుతో పార్టీని నడిపిస్తున్న మీరు ఒకటి ఆలోచించాలి దేవుడు ఎప్పుడు శాంతిని, ధర్మాన్ని, ప్రేమని, – పంచుతూ ప్రజల్ని పాలించమంటాడు, తప్ప దాడులు చేయమని ఏ మతం చెపదు కాబట్టి మీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. దాడులు చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ నిరసిస్తు మీ వైఖరి పైన ప్రజలను చైతన్య వంతం చేస్తాందాదులతో బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటాన్ని ఆపలేరు: ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు.ముస్తాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో అప్షన్ సభ్యులు సర్వర్ పాషా పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంపై దాడికి నిరసనగా
## రేపు కరీంనగర్ బంద్ : ఎమ్మెల్యే గంగుల



కరీంనగర్ టౌన్ మే 8 ( జనం సాక్షి ) రేపటి కరీంనగర్ బందుకు నగర ప్రజలు సహకరించాలి: ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కరీంనగర్‌లో తన క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మధ్య భేదాభిప్రాయాలు సహజమేనని, అయితే కరీంనగర్ చరిత్రలో తొలిసారిగా తన క్యాంపు కార్యాలయంపై దాడి జరగడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులెవ్వరైనా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. గురువారం జరిగిన ఈ ఘటనకు నిరసనగా శనివారం కరీంనగర్ నగర బంద్‌కు పిలుపునిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు శాంతియుతంగా బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా శాంతియుతంగా బంద్‌లో పాల్గొని సహకరించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విజ్ఞప్తి చేశారు.

## వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు




కరీంనగర్ టౌన్ మే 8 ( జనం సాక్షి ) వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో రెడ్ క్రాస్ జెండాను చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, కమిటీ సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల మునీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోల మాలతి, న్యాయవాది కోల సంపత్ రెడ్డి, లిబర్టీ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ పి. శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ ఎండీ నసీరుద్దీన్ రక్తదానం చేశారు.

## బీజేపీ దాడులకు బీఆర్ఎస్ భయపడదు



కరీంనగర్ టౌన్ మే 8 ( జనం సాక్షి ) కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని బీజేపీ గుండాల చర్యగా పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకుడు జీవి రామకృష్ణారావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ కార్యకర్తలు దాడులకు పాల్పడటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గూండాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. కేటీఆర్‌పై బీజేపీ చేసిన ఆరోపణలకు ఇప్పటికే సమాధానం ఇచ్చారని, కోర్టులు కూడా బీజేపీ ఆరోపణలను తప్పుపట్టాయని పేర్కొన్నారు. విమర్శలకు ప్రతివిమర్శలు ఉండాలని కానీ భౌతిక దాడులు సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి వెనుక కాంగ్రెస్ హస్తం కూడా ఉందని ఆరోపిస్తూ, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యాఖ్యలే దీనికి కారణమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యమని, రైతు సమస్యలపై బండి సంజయ్ మాట్లాడకుండా కేవలం హిందుత్వ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్‌ను స్మార్ట్ అండ్ సేఫ్ సిటీగా దేశంలో 11వ స్థానానికి తీసుకెళ్లామని, ఇప్పుడు మాఫియా, గూండాగిరితో నగరాన్ని భ్రష్టుపట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ దాడులకు బీఆర్ఎస్ భయపడదని, అవసరమైతే ప్రతిదాడులు కూడా తప్పవని హెచ్చరించారు. బీజేపీ దాడికి నిరసనగా రేపు నగర బంద్ నిర్వహిస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారని తెలిపారు.

## స్టేడియంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



కరీంనగర్ టౌన్ మే 8 ( జనం సాక్షి ) రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ మరియు కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ స్టేడియం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ చిన్నారులు, యోగా శిక్షకులు, క్రీడాకారులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన పొన్నం ప్రభాకర్ అంచెలంచెలుగా ఎదిగి మంత్రిగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్‌తో పాటు సిద్దిపేట జిల్లాలో క్రీడల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బాబు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఉపాధ్యక్షుడు గంపల శ్రీనివాస్, జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి స్వరూప్ చారి, సంయుక్త కార్యదర్శి ఆనంద్ కిషోర్, ఏ. ప్రశాంత్, బాలభవన్ డైరెక్టర్ మంజుల, శిక్షకులు రాధాకృష్ణ, పవన్ కుమార్, సంపత్ కుమార్, సాయి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 8 (జనంసాక్షి) వేములవాడ అర్బన్ మండలంతో పాటు పట్టణంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తాసిల్దార్ జయంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ మండలంలోని మారుపాక, అనుపురం, మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి, బాలనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు నిర్వాహకులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలో రైస్ మిల్లుల్లో ధాన్యం అన్లోడింగ్ ఏ విధంగా జరుగుతుంది పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐలు శ్రీనివాసు, శ్రీధర్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్



పిట్లం మే 08(జనం సాక్షి) పిట్లం మండల పరిధిలోని గోద్మేగం గ్రామంలో కరేగం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ మహేందర్ కుమార్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తూకం చేస్తున్న పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ధాన్యం పై తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలని ఆయన సూచించారు. అలాగే ధాన్యం లో తేమ శాతం పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.

## భిక్కనూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం



భిక్కనూరు మే 08 (జనం సాక్షి మండల ప్రతినిధి) వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా,వారిలోని సృజనాత్మకతను మరియు నైపుణ్యాలను వెలికితీసేందుకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 'సమ్మర్ క్యాంప్' (వేసవి శిబిరం) నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆర్. రాజ గంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పీఎంశ్రీ జెడ్పీ. హెచ్.ఎస్,జి. భిక్కనూరు తేది:11-05-2026 నుండి తేది:25-05- 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు శిక్షణ ఇస్తాము అని తెలియజేసారు. ఈ 15 రోజుల శిబిరంలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా,శారీరక,మానసిక వికాసానికి తోడ్పడే పలు అంశాలపై నిపుణులతో శిక్షణ ఇప్పించనున్నారు. అందులో ప్రధానంగా:డ్రాయింగ్ (చిత్రలేఖనం),కంప్యూటర్ పరిజ్ఞానం,కరాటే (ఆత్మరక్షణ విద్య) యోగా మరియు ధ్యానంఇండోర్ గేమ్స్ (చదరంగం, క్యారమ్స్ తదితర ఆటలు) ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ మాట్లాడుతూ,విద్యార్థులు సెలవుల్లో సెల్ ఫోన్లకు,టీవీలకు పరిమితం కాకుండా ఇలాంటి శిబిరాల్లో పాల్గొని కొత్త విషయాలను నేర్చుకోవాలని కోరారు. భిక్కనూర్ మండలంలోని విద్యార్థులందరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి



**ముత్తారం మే 08(జనంసాక్షి)**ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.రైతులు ఆయిల్‌పామ్ సాగు తోపాటు కూరగాయలు,పండ్ల తోటలపైన రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారిని అనూష పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పంటల నుంచి ఆయిల్ ఫామ్ సాగు వైపు మల్లాలని సూచించారు.ఆయిల్ ఫామ్ సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.సబ్సిడీ ద్వారా మొక్కలు, డ్రిప్,అంతర పంట సాగుకు కృషి అన్నారు. ఎకరానికి 5 మొక్కలు అవసరం అవుతాయని, ఒక మొక్క కేవలం రూ.20 ఉంటుందని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ వాళ్లకు 100 శాతం సబ్సిడీ, బిసి, ఓసి లకు 90 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ఒక ఎకరానికి రూ.4,200 చొప్పున 3 సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.అదేవిధంగా నీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం మార్కెటింగ్ తదితర విషయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.అదే విధంగా రైతులు పండించే నేలలో పంట మార్పిడి చేయడం వలన అధిక దిగుబడి వచ్చి రైతు అధిక లాభాలు పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు.గ్రామంలోని రైతులు రసాయన ఎరువులు వినియోగించడం వలన నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని దానికి బదులుగా సేంద్రియ ఎరువులు వినియోగించడంతో స్వచ్ఛమైన కూరగాయలు,పండ్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.మండల కేంద్రంలో అయిల్ ఫామ్ పంట పండించిన రైతుకు 180000రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అల్లాడి యాదగిరిరావు,హార్టికల్చర్ అధికారి జ్యోతి,ఏఈఓ సౌమ్య, అయిల్ ఫామ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అజయ్, కే డి సి సి ముత్తారం బ్రాంచ్ మేనేజర్,తోపాటు సర్పంచులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలని శాసిస్తున్న బీజేపీ



**మల్లాపూర్ మే08 (జనంసాక్షి)**సమకాలిన ప్రపంచంలో పరిస్థితులకు అనుగుణంగా మనగలిగిన వారే రాజకీయాలను ప్రభావితం చేయగలరు ఒకవేళ పరిస్థితులను అంచనా వేయలేని స్థితిలో వైఫల్యం చెందుతారు. బీజేపీ ఎత్తుకు పై ఎత్తు వేసి విజయ తీరానికి చేరుతున్నాయి కాంగ్రెస్ పార్టీ ప్రజలను తమవైపు తిప్పుకోలేకపోతుంది. ఇదే సమయంలో మరోవైపు ప్రాంతీయ పార్టీలు తమ ప్రభాళ్యాన్ని చాటుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ఒకనాడు రెండు సీట్లతో రాజకీయాన్ని ప్రారంభించిన బీజేపీ ఇప్పుడు దేశవ్యాప్తంగా తన ప్రభావాన్ని చూపుతూ వస్తుంది. దీనికి గల ఎన్ని కారణాలు ఉన్నా ముఖ్యంగా దిశ నిర్దేశం చేసి పార్టీని విజయతేరాంవైపు నడిపించడంలో ఇద్దరు నేతలు నరేంద్ర మోడీ, అమిత్ షా లాంటి బలమైన రాజకీయ వ్యూహాలు రచించి ప్రత్యర్థుల బలహీనతలను అవకాశంగా మలుచుకుని ఏ చిన్న ప్రయోజనాన్ని కూడా వదులుకోకుండా అధికారం కోసం కృషిచేస్తున్నారు. ప్రజల నాడి, పారదర్శక పాలన సమర్థవంతమైన నాయకత్వంలో ప్రజల మన్నను చురగోని సామజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత చేరువై ప్రజాధారణను పెంచుకుంటూ సంగర్వంగా ప్రగతిపతం వైపు దేశాన్ని నడిపిస్తున్నారు. ప్రపంచ దేశాలు మధ్య యుద్ధ వాతావరణం సమీపిస్తున్న విపత్కార పరిస్థితులు దేశాన్ని ఇబ్బంది కరంగా మారిన దేశ భద్రతకొరకు అనునిత్యం కంటికి రెప్పలా కాపాడుకుంటూ రక్షణ రంగాన్ని వాణిజ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నారు. సమర్థవంతమైన నాయకత్వంతో మరింత చేరువగా చేస్తున్నారు. అధికారమే లక్షంగా బీజేపీ అన్ని రాష్ట్రాలలో పట్టు కోసం ప్రయత్ని స్తున్నారు. ఆర్ ఎస్ ఎస్ మరియు దాని అనుబంధ సంస్థలు బీజేపీ ని అధికారం వైపు తీసుకెళ్తున్నాయి. వీటన్నిటికీ కారణం సుధీర్ఘ కాలం దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి మోడీ తో కలిసి జాతీయస్థాయి నాయకుల పురోగతి కనపడుతుంది.ఆర్టికల్ రచన విశ్లేషణ జి. మల్లేష్.

# లింగన్నపేటలో మాల సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ వార్షికోత్సవం

## హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**గంభీరావుపేట మే 08(జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా రెండు రోజులపాటు మహోత్సవ కార్యక్రమాలు నేత్రపర్వంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజున అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి రెండవ రోజు అమ్మవారి కల్యాణానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. విచ్చేయగా సంఘ సభ్యులు కేటీఆర్ కు ఘనసాగ ఘనసాగతం పలికి శాలువాలతో సత్కరించారు. వారితోపాటు నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య. గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య. వివిధ గ్రామాలకు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని వేద పండితులు సుదర్శన్ శర్మ. నేత్రపర్వంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కోడి బియ్యం కట్న కానుకలు సమర్పించి అమ్మవారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని పోచమ్మ తల్లి దయవల్ల పాడి పంటలు పిల్ల పాపలతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండేలా చూడాలి తల్లిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ మాల సంఘ సభ్యులు దుబాసి రాజు. చింతల కిష్టయ్య. ఆంజనేయులు. నాయకులు మాల సంఘ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, మే 8 ( జనం సాక్షి)**మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలను నగరంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు పూలు, పండ్ల మొక్కలను అందజేసి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ నగర అధ్యక్షుడు చౌకత్ అలీ, నాయకులు వాజిద్, గంగాధర చందు, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గంగుల కమలాకర్ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని కొనియాడారు.

# రాజాపూర్ గ్రామ సమస్యలను పరిష్కరించండి

## ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**రామగిరి, (జనంసాక్షి ) :** రామగుండం 3 ఏరియా ఓసీ2 విస్తరణలో భాగంగా ఇండ్లు, భూములు కోల్పోతున్న రాజాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు జారీ చేశారు. గత నెల 28న తేదిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ కు ఆనుకుని ఉన్న భూములకు, ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. గ్రామంలో టెంపరరీ నెంబర్లు కేటాయించిన ఇండ్లకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రాజాపూర్ గ్రామ శివారులో(ఆదివారంపేట) 18ఎకరాలకు 14 ఎకరాలే తీసుకున్నారని, మిగతా 4ఎకరాల్లోని ఇండ్లని, భూములను తీసుకోవాల్సిందిగా కోరారు. సింగరేణి బ్లాస్టింగ్ల వల్ల గ్రామంలోని కొన్ని ఇండ్లు పగుళ్లు ఏర్పడి కూలిపోయే దశలో ఉన్నాయని, కావున వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అంతేకాకుండా రాజాపూర్ గ్రామానికి సంబంధించి కుల, నివాసం, ఆదాయ సర్టిఫికెట్లు నిలిపివేశారని వెల్లడించారు. దానివల్ల గ్రామస్తులు, ముఖ్యంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో పేర్కొన్నారు. స్పందించిన కలెక్టర్ మంథని ఆర్డీవో, రామగిరి తహసీల్దార్, ఆర్జీ - 3 జీయంకు రాజాపూర్ గ్రామంలోని సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

# వరి ధాన్యం కొను గోళ్లు లేక ఆందోళనలో రైతాంగం



**ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళను వెంటనే వేగవంతం చేయాలి. ఎండల్లో రైతులు గోస పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల ధాన్యమును కళ్ళల నుండి ( కొనుగోలు కేంద్రం నుండి) వెనువెంటనే కంటల చేసి రైస్ మిల్లుల్లోకి తరలించి రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్న ఎన్నికలకు ముందు మీరు రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము .కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైన్యాన్ని ప్రజలందరూ గమనించాలని కోరుచు న్నాను.అధికార పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన అన్ని హామీలను నెరవేర్చాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం

# కథలాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో



**కథలాపూర్ మే 8(జనం సాక్షి )**కథలాపూర్ మండలం నిన్నటి రోజున కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మరియు హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన దాడిని ఖండిస్తూ గౌరవ వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుల మరియు పార్టీ ఆఫీస్ ల పైన జరిగిన దాడిని ఖండిస్తూ జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో ఈరోజు నిరసన కార్యక్రమాన్ని తెలిపి స్థానిక శాసనసభ్యులు పాడి కౌశల్ రెడ్డి పైన మరియు కరీంనగర్ ఎమ్మెల్యే పైన ఆఫీసులో చేసిన దాడిని ఖండిస్తూ ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కథలాపూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన కథలాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో కథలాపూర్ మండల మాజీ ఎంపిటిసి మామిడిపల్లి రవి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భూమా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, సర్పంచులు రాంమోళ్ల సురేష్,సాంబా నవీన్,మాజీ ఎంపీటీసీ దొప్పాల హైమావతి జలందర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు గ్రామ మండల స్థాయి వివిధ హోదా లో ఉన్న తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల నుండి కల్లాలలోనే వరి కుప్పలు

- వరి ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం
- రైస్ మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**కమ్మర్పల్లి మే 08(జనంసాక్షి)**
నెలరోజుల నుండి కల్లాల్లోనే పేరుకుపోయిన ధాన్యం రైస్ మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రోజున మండలం లోని బషీరాబాద్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు.క్వింటాల్కు 10 కిలోల తరుగు తీయడం దోపిడీ అన్నారు. పంట నాణ్యత బాగున్న ఎలాంటి తెగుళ్లు లేకున్నా రైతులను ఇబ్బంది పెట్టడం అన్యాయం ఇది బహిరంగ దోపిడీ వెంటనే ఈ తరుగు అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా కోరారు. అలాగే రైతులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు రైస్ మిల్ అసోసియేషన్ తో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ తరుగు లేకుండా ధాన్యాన్ని తీసుకోవాలని కోరారు.ఒక్క బషీరాబాద్ గ్రామంలోనే 125 లారీ వరి ధాన్యం కల్లాల్లోనే ఉండిపోయిందని అకాల వర్షంతో రైతుల తీర ఆందో ళనలో ఉన్నారని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చర్య తీసుకుని కల్లాలోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్క్ తరలించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే వెంటా గ్రామ సర్పంచ్ బైకని గంగ జాముని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, మాజీ సర్పంచ్లు గడ్డం స్వామి,ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, బద్దం చిన్న రెడ్డి, గడ్డం శ్రీధర్, రాజా గౌడ్, నర్సయ్య అధికారులు ఐకెపి సిబ్బంది రైతులు గ్రామ ప్రజలు ఉన్నారు.





# కిక్కిరిసిన బస్సులు అస్తవ్యస్తంగా సమయపాలన

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇదే రూట్‌లో ప్రయాణిస్తున్న ఓ గర్భిణీ స్త్రీకి బస్సులో కూర్చోవడానికి సీటు దొరకని పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికులతో నిండిపోయిన బస్సులో ఆమె ఇబ్బంది పడుతుండటాన్ని గమనించిన కండక్టర్ తన సీటును త్యాగం చేసి ఆమెను కూర్చోబెట్టాడు. కండక్టర్ చూపిన మానవత్వాన్ని చూసి ప్రయాణికులు అభినందనలు తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని స్పందించిన ఆయన చర్య అందరి ప్రశంసలు అందుకుంది.గత కొన్ని రోజులుగా అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణించడం వల్ల బస్సులపై ఒత్తిడి పెరిగి తరచూ టైర్లు పంక్చర్ అవుతున్నాయని, మార్గమధ్యలో బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులను మరో బస్సులో తరలించే ఘటనలు కూడా తరచూ జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి భీంగల్– నిజామాబాద్ రూట్‌లో అదనపు బస్సులు నడపడంతో పాటు సమయపాలన పాటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గజ్జల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పెప్పర్ స్ప్రే లకు భయపడకుండా రాష్టాన్ని సాధించి తల్లి సోనియా గాంధీ ని ఒప్పించి మెప్పించిన నాయకుడు,ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తూ, బీసీ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.బీసీ సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం మీరు చేస్తున్న సేవలు మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు ఇంకా ఎన్నోసేవలు.అఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి ,మాజీ ఎంపిటిసి గుండెలి శ్రీనివాస్,తాళ్ల విజయ రెడ్డి,కేకే యువసేన అధ్యక్షులు అరుట్ల మహేష్,ఆగుళ్ల రాజేశం,రంజాన్ నరేష్,మిరుదొడ్డి భాను,శీల ప్రశాంత్, బాల్సన్ శ్రీనివాస్, యారటి కర్ణాకర్, గూడూరు చాకలి బాబు, దొనకుల కొండయ్య,గాంతరాజు, గోపాలపల్లి గురుబాబు, గన్నేవాని పల్లె మాజీ సర్పంచ్ మల్లేష్, బండారి సాయి,చెవుల నరేష్,మోర్రాయి పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్కు ఘన స్వాగతం పలికి సన్మానించిన రజక సంఘము సభ్యులు

**ఇల్లంతకుంట మే 08(జనంసాక్షి)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో సీతాలమ్మ మదేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా గౌరవ మానకొండూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ రసమయి బాలకిషన్ దర్శనం చేసుకున్నారు.అనంతరం రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహ రెడ్డి,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, లక్ష్మారెడ్డి,మాజీ వార్డు సభ్యులు చేరాల ప్రభాకర్, మామిడి తిరుపతి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చలువాల సతీష్, రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి రవీందర్, అంతగిరి భాస్కర్, అలవాల రాజేశం, సలీం,దుర్శెట్టి బాలయ్య, సిరికొండ రాజు, అంతగిరి శ్రీనివాస్ దురిశెట్టి లింగయ్య, సిరికొండ పరశురాం, సిరికొండ దేవయ్య, అంతగిరి హరికృష్ణ, దురుశెట్టి శశిధర్, రజక సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## వంద శాతం స్వీయ గణన పూర్తిచేసిన కొరంపల్లి తండా

**పిట్లం మే 08(జనం సాక్షి)**
పిట్లం మండల పరిధిలోని కోరన్ పల్లి తండాలో 100% స్వీయ గణన ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయినట్లు తహసిల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలనుసారం శుక్రవారం రోజున కోరన్ పల్లి తండ లోపిట్లం మండల పరిధిలోని 100% స్వీయ గణన గ్రామంగా నిలిచింది. అని అన్నారు మండల పరిధిలోని అన్ని గ్రామాలు కూడా స్వీయ గణన ప్రక్రియ వేగవంతంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారడ్ పల్లి సర్పంచ్ ఆకారం రవి, రెవెన్యూ, సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పెళ్లికూతురులకు పుస్తె మట్టెలు అందజేత..

### ముగ్గురు పేద పెళ్లికూతురుల వివాహాలకు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం అందజేశారు..

**కామారెడ్డి ప్రతినిధిమే 8( జనంసాక్షి)**
ముగ్గురు పేద పెళ్లి కూతుర్ల వివాహాలకు అవసరమైన పుస్తె మట్టలను టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం అందజేశారు. కామారెడ్డికి చెందిన సిద్దేశ్వరి ఆటో నడుపుతూ జీవననీ కొనసాగిస్తుండగా ఆమెకు గోపాల్ పేటకు చెందిన సంతోష్ కుమార్ తో వివాహం నిశ్చితార్థమైంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో ఆమె పెళ్లికి అవసరమైన పుస్తె మట్టలను అందజేశారు. అలాగే దోమకొండ గ్రామానికి చెందిన ఎల్లారపు యశోద కూతురు స్వాతిక, అంచనూర్ గ్రామానికి చెందిన సత్తవ్వ కూతురు లాస్యకు కూడా పుస్తె మట్టలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ అంజన్న, ప్రధాన కార్యదర్శి జూలూరు సుధాకర్, పంపరి లక్ష్మణ్, గడ్డమీద మహేష్, రాజు, రాజశేఖర్, రాహుల్, బాబు గౌడ్ పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహణ



**కరీంనగర్ టౌన్ మే 8 (జనంసాక్షి)**
కరీంనగర్ మండలం దుర్శెడ్ గ్రామ రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రైతులకు మేలైన సాగు పద్ధతులు, వానాకాలం సాగుకు అవసరమైన సూచనలు అందిస్తూ వ్యవసాయ శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త ఇ. రజనీకాంత్ మాట్లాడుతూ తక్కువ యూరియా వినియోగం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవాలని, పంట వ్యర్థాలను కలియదున్నడం ద్వారా నేల ఆరో?యాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. శాస్త్రవేత్త డా. ఇ. ఉమారాణి మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు, అవసరానికి తగ్గట్టే రసాయనాల వినియోగం, పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 4వ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రైతులు సమీకృత వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ ఆదాయం పెంచుకోవాలని సూచించారు. చెగుర్తి ఉపసర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి సత్యం పంట వ్యర్థాలను కలియదున్నడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించగా, ఉద్యానవన అధికారి ఐలయ్య ఆయిల్ పామ్ సాగు, బిందు సేద్యం అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇఫ్కో ప్రతినిధి బాలాజీ నానో ఎరువుల వినియోగంపై వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి కృష్ణ, స్వర్ణలతతో పాటు సుమారు 53 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# సెలెక్షన్ కాదు, సెటిల్‌మెంట్ - కబడ్డీ ఖ-14 ఎంపికల్లో వివాదం



## నిజామాబాద్ పీఈటీ తీరుపై క్రీడాకారుల ఆగ్రహం, పారదర్శకత డిమాండ్

**నిజామాబాద్ బ్యూరో, మే 8(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-14 కబడ్డీ జట్టు ఎంపికలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ప్రతిభకు పట్టం కట్టాల్సిన చోట పైరవీలు, వ్యక్తిగత ప్రయోజనాలు రాజ్యమేలుతున్నాయని బాధిత క్రీడాకారులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా నుంచి సెలెక్షన్ కమిటీలో పాల్గొన్న ఓ వ్యాయామ ఉపాధ్యాయురాలి తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అసలు వివాదం ఏమిటి?**

క్రీడా నిబంధనల ప్రకారం, సెలెక్షన్ కమిటీలో ఉన్న ఏ సభ్యురాలి స్వంత పిల్లలు పోటీలో ఉంటే, ఆ సభ్యురాలు ఎంపిక ప్రక్రియకు దూరంగా ఉండాలి. ఇది 'ప్రయోజనాల వైరుధ్యం' ను నివారించడానికి ఉన్న ప్రాథమిక నియమం. కానీ, ఆరోపణల ప్రకారం నిజామాబాద్ పీఈటీ తన కూతురు జట్టులో ఉండగానే, అదే జట్టుకు కోచ్‌గా వెళ్లడమే కాకుండా, సెలెక్షన్ కమిటీలో కీలకంగా వ్యవహరించారు.

"అబ్జర్వర్‌తో ఉన్న పరిచయాలను వాడుకుని కమిటీలోకి వచ్చారు. గ్రౌండ్‌లో చెమటోడ్చి ఆడిన ప్రతిభావంతులను పక్కనపెట్టి, తనకు నచ్చిన వారినే ఎంపిక చేయించుకున్నారు" అని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. "నా ఇష్టం? నా కూతురే ఆడుతుంది" అనే ధోరణిలో ఆమె వ్యవహరించారని క్రీడాకారులు వాపోతున్నారు.

**ప్రతిభకు దక్కని గుర్తింపు**

"ఏడాదంతా కష్టపడి ప్రాక్టీస్ చేస్తాం. గ్రౌండ్‌లో సత్తా చాటుతాం. కానీ చివరికి సెలెక్షన్ లిస్ట్‌లో లాబీయింగ్ చేసిన వారి పేర్లే ఉంటాయి" అని ఒక జూనియర్ క్రీడాకారిణి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇదే తంతు జరుగుతోందని, దీంతో నిజమైన క్రీడాకారులు నిరుత్సాహానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాల నుంచి కూడా ఈ వ్యవహారంపై ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు, క్రీడా సంఘాలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని బాధితులు చెబుతున్నారు.

**డిమాండ్లు ఏమిటి**

ఈ వివాదం నేపథ్యంలో క్రీడా వర్గాలు, తల్లిదండ్రులు పలు డిమాండ్లు చేస్తున్నారు:

**విచారణ జరపాలి:**

నిజామాబాద్ పీఈటీ పాత్రపై, సెలెక్షన్ ప్రక్రియపై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి.

**చర్యలు తీసుకోవాలి:**

నిబంధనలు ఉల్లంఘించిన అధికారులు, కోచ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**తిరిగి సెలెక్షన్లు:**

పారదర్శకంగా, వీడియో రికార్డింగ్‌తో, నిష్పక్షపాతమైన అబ్జర్వర్ల సమక్షంలో తిరిగి ఎంపికలు నిర్వహించాలి.

**నియమావళి అమలు:**

'ప్రయోజనాల వైరుధ్యం' నిబంధనను కచ్చితంగా అమలు చేయాలి. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి.

**క్రీడల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

"ఇలాగే కొనసాగితే గ్రౌండ్‌లో క్రీడలు కాదు, గదుల్లో రాజకీయాలే మిగులుతాయి. నిజమైన టాలెంట్ కనుమరుగైపోతుంది" అని సీనియర్ క్రీడాకారులు హెచ్చరిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే అవినీతి, పైరవీలు చూసిన పిల్లలు క్రీడలపై ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం బాధితులు న్యాయం కోసం పోరాడుతున్నారు. అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోకపోతే, ఈ వ్యవహారాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. క్రీడల్లో ప్రతిభకు మాత్రమే చోటు ఉండాలని, లాబీయింగ్‌కు కాదని వారు నినదిస్తున్నారు.

ఈ ఆరోపణలపై సంబంధిత విద్యాశాఖ, క్రీడాశాఖ అధికారులు స్పందించి, వాస్తవాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో, భవిష్యత్ తరాల క్రీడాకారుల నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

## వేసవికాలం దృష్టిలో పెట్టుకొని నీటి ఏద్దడికి తక్షణ ఏర్పాట్లు

**భిక్కనూరు మే 08 (జనం సాక్షి మండల ప్రతినిధి)**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది, దాంట్లో భాగంగా సింగిల్ ఫేస్ మోటార్లను ఎస్సీ కాలనీ మాలవాడలో సత్తురి ప్రభాకర్ ఇంటిదగ్గర బోర్ మోటారు కాలిపోవడంతో తక్షణమే వార్డు సభ్యుడు వడ్ల శ్రీనివాస్ చారి ప్రత్యేక చర్యలు తీసుకొని పాలకవర్గంతో సంప్రదించి నూతన మోటర్ ను బిగించడం జరిగింది, ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్యకు వార్డు సభ్యుడు వడ్ల శ్రీనివాస్ చారి,పాలకవర్గ సభ్యులు ,గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్, ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు, ఈక్రమంలో పంచాయతీ ఈవో పాత లక్ష్మి,వార్డు సభ్యులు వీరస్వామి,కంతి నర్సింలు, రామస్వామి, నట్ట లింగం కాలనీవాసులు పాల్గొన్నారు.

## గౌడ సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

### మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్‌కు సన్మానం

సిరికొండ, మే 8 (జనం సాక్షి):

రాష్ట్ర కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ గారిని సిరికొండ మండల గౌడ యూత్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా సిరికొండ మండల గౌడ యూత్ అధ్యక్షుడు కోరేపు శ్రీకాంత్ గౌడ్, మండల గౌడ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కిషోర్ గౌడ్ కలిసి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ గౌడ సమాజానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అలాగే మండలంలోని గౌడల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందించి, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ గారికి మండల గౌడ యువజన సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.





## వేదమంత్రాలతో కొలువైన ఎల్లమ్మ తల్లి

### గౌడ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

**మోర్తాడ్, మే 8 (జనంసాక్షి)**

మోర్తాడ్ మండల కేంద్రంలో శ్రీ విద్యా రణ్య భారతి స్వామిజీ ఆశీస్సులతో గౌడ సంఘం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పుట్ట ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది.దీక్షితులు, గ్రామ పురోహితులు పుట్ట ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతిష్టాపనకు ముందు యజ్ఞం నిర్వహించారు.గౌడ కులస్తులు,మహిళలు అమ్మవారికి బియ్యం పోసి,గంగాజలంతో ప్రదక్షిణలు చేశారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నసత్రం భక్తులకు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలకు సంస్కారాలు,శ్లోకాలు నేర్పాలన్నారు.వేరొకరి నుండి ఉపకారం పొందితే దానికి బదులుగా ఇంకొకరికి ఉపకారం చేయడమే సంస్కారం అవుతుందని చెప్పారు.మనం పుట్టిన నెల తల్లికి రుణపడి ఉండడం,తల్లిదండ్రుల ఆశీర్వాదం అందుకోవడం తప్పనిసరిగా చేయాలన్నారు.ఎల్లమ్మ దేవి గౌడ సంఘ కార్మికులకు,మహిళలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడు గౌడ సంఘ సభ్యులు,కుల బాంధవులు,మహిళలు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో వ్యక్తి మృతి - పోలీసులు కేసు నమోదు..

**గోదావరిఖని, జనంసాక్షి :**

గోదావరిఖని రామ్‌నగర్ ప్రాంతంలో ఆరారి రేవతి (34) అనే వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం, రేవతి గత కొంతకాలంగా మానసిక ఒత్తిడి, ఒంటరితనం, మద్యం అలవాటుతో బాధపడుతున్నారని తెలుస్తోంది. గురువారం రాత్రి ఆయన ఇంట్లో మృతి చెందిన స్థితిలో కనిపించారు. ఈ ఘటనపై ఆయన అన్న ఆరారి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతికి గల కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.ఇలాంటి ఘటనలపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం తెలియనున్నాయి.





## నర్సింగపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

**బోయినపల్లి, మే 08 (జనంసాక్షి)**

మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం సమగ్ర పశు వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, మండల అధికారి డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పశువులకు చూడు నిర్ధారణ పరీక్షలు చేయడంతో పాటు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. పశువుల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెటర్నరీ అధికారులు మధుమిత రెడ్డి, నరేందర్, రజిత, గ్రామ సర్పంచ్, డైరీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అవసరమైన వాహనాలను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు.నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేసి ఆలస్యం లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని సూచించారు.రైస్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం స్వీకరించాలని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు వారి బ్యాంకు ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం జన్మదిన వేడుకల్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**చిగురుమామిడిలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు..**

**శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..**

**చిగురుమామిడి మే8 (జనంసాక్షి):** పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారుడు,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.డిసిసి ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ యువ నాయకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆయుష్మాన్ బ్లడ్ బ్యాంకు వారు రక్తదాతల నుండి 35యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా సేకరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతూ,నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు.మంత్రి భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాధించాలని సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మాజీ జెడ్పిటిసి,డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,డిసిసి కార్యదర్శి సాంబారిబాబు,బడుకోలు దేవేందర్ రెడ్డి,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజు గౌడ్,సర్పంచులు గూల్ల రజిత-రాజు,కొంకట మౌనిక,అలువల శంకర్,కాటం సంపత్ రెడ్డి,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,కూతురు రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్,బోయిని వంశీ, బెజ్జంకి అంజయ్య,ఎలగందుల లక్ష్మణ్,జిల్లెల్ల రమేష్, పూదరి వేణు, శిరవేణి సంపత్, పోటు మల్లా రెడ్డి, విష్ణమా ఛారి, దొబ్బల బాబు, గుజ్జుల రాజు, పిల్లి తిరుపతి, పెసరి శ్రీనివాస్, భగవాన్ ప్రసాద్,కవ్వంపెల్లి సంజీవ్,గాదెపాక సునీల్,మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి, దోమ నరసింహ రెడ్డి,చొప్పదండి సాయి కుమార్, ముద్రవేణి కుమార్,సులుగురి సత్యనారాయణ రెడ్డి,బాలకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.







## కొనుగోలు కేంద్రంలో వడ్లు మాయం

### ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు కోట శ్రీనివాస్

**సుల్తానాబాద్,మే 08 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మార్కెట్ కొనుగోలు కేంద్రంలో తాను కుప్ప పోసుకున్న వడ్లను మాయం చేశారని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రైతు కోట శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా కొనుగోలు కేంద్రంలో ఉంటున్న ధాన్యం, శుక్రవారం ఉదయం చూసేసరికి దాదాపు ఒక బ్యాగ్ వడ్లను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తీసుకుపోయారని వాపోయారు. కొనుగోలు కేంద్రాలలో నైట్ వాచ్మెన్ ఉన్నా కానీ వడ్లు దొంగతనానికి గురవుతున్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి, ఇలాంటి వి జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోట శ్రీనివాస్ కోరారు.



## యువతి అదృశ్యం

**ఎలిగేడు,మే 08(జనంసాక్షి) :** ఎలిగేడు మండలం రాములపల్లికి చెందిన చిన గంట రేఖ (16) మైనర్ బాలిక ఈనెల,5న ఇంటి నుండి బయలుదేరి వెళ్లిపోయిందని, ఎనిమిదవ తరగతి చదువుతున్న రేఖ, తల్లి లక్ష్మి చదువుకోవాలని, మాతో పనికి వద్దన్నకారణంగా, వెళ్లిపోయి మూడు రోజులు గడిచిన ఇంటికి తిరిగి రాలేదని, తండ్రి జన్నయ్య ఎలిగేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుకర్ తెలిపారు. వెళ్లేటప్పుడు తెల్ల చుడిదార్ ధరించిందని, ఎవరికైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు.





## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం

- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా
- బాధ్యతలు చేపట్టిన నూతన సిఐ రంజిత్ రావ్

**సుల్తానాబాద్,మే 08(జనంసాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని సుల్తానాబాద్ నూతన సీ ఐ గా బాధ్యతలు చేపట్టిన పొన్నమనేని రంజిత్ రావ్ పేర్కొన్నారు. గతంలో సుల్తానాబాద్ లో విధులు నిర్వహించిన సీఐ సుబ్బారెడ్డి హైదరాబాద్ మల్టీ జోన్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, వరంగల్ జిల్లా శాయంపేట లో విధులు నిర్వహిస్తున్న రంజిత్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యమని అన్నారు. సర్కిల్ పరిధిలో ఏలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా మత్తు పదార్థాలు గంజాయి వంటివి శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సిఐ కార్యాలయ సిబ్బంది బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, పొత్కపల్లి, ఎలిగేడు,జూలపల్లి ఎస్ ఐ లు పి చంద్రకుమార్, డి రమేష్, ఎస్ వెంకటేష్, సి హెచ్ సనత్ కుమార్, ఎల్ మధుకర్, లతోపాటు సుల్తానాబాద్ ట్రీ ఎస్సై అశోక్ రెడ్డి, సర్కిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ దీక్ష స్వాముల ఉపశమన దీక్షా శిబిరాన్ని సందర్శించిన ప్రముఖ పారిశ్రామికవేత్త దుగ్యాల సంతోష్ రావు

**సుల్తానాబాద్,మే 08 (జనంసాక్షి) :** హనుమాన్ దీక్ష స్వాముల ఉపశమన దీక్ష శిబిరాన్ని శుక్రవారం ప్రముఖ పారిశ్రామికవేత్త దుగ్యాల సంతోష్ రావు లాంఛనంగా ప్రారంభించారు. గత నాలుగు సంవత్సరాలుగా, సుల్తానాబాద్ పట్టణంలో మాల వేసుకొని సుల్తానాబాద్ పట్టణ మీదుగా, కొండగట్టుకు వెళ్తున్న స్వాముల కోసం ఉచితంగా పంపిణీ చేసే అల్ప హారం, ఫ్రూట్స్, అందించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం,నుండి ఉపశమన దీక్ష శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దుగ్యాల సంతోష్ రావు మాట్లాడుతూ, గత కొద్ది సంవత్సరాలుగా, ఈ శిబిరం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మీదుగా వెళ్లే స్వాములు ఈ యొక్క శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,ఈర్ల శేఖర్, రౌతు సురేష్,తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి కుమార్, గుండేటి మధు, సాయి,కళ్లెం ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ROB మంజూరుతో జిల్లాకు అభివృద్ధి బాట : ఎంపీ అరవింద్ కృషి ప్రశంసనీయం: నక్క రాజేశ్వర్

**సిరికొండ, మే 8 (జనం సాక్షి):** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నాయకత్వంలో ఇందల్వాయి, జానకంపేట్ ప్రాంతాల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు ROB మంజూరు కావడం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన అభివృద్ధి కార్యక్రమమని బీజేపీ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ పేర్కొన్నారు.కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ తదితరుల సహకారంతో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ, భీంగల్ మండలాల ప్రజలు రైల్ల రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఇప్పుడు ROB నిర్మాణంతో ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే అనేక ఖీఃలు నిర్మాణ దశలో ఉండగా, మాధవనగర్ వంటి కీలక బ్రిడ్జిలు చివరి దశకు చేరుకోవడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజల తరఫున ఎంపీ ధర్మపురి అరవింద్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు.అభివృద్ధి విషయంలో ప్రతిపక్షాలు పోటీ పడాలని, అనవసర విమర్శలు చేసి కాలయాపన చేయడం మానుకోవాలని నక్క రాజేశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఒకవైపు జిల్లాలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్ముకోలేక, వర్షాలకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ధర్పల్లి బాబురావు, మలోత్ రాజేందర్, కనగందుల గోపి, సూరి నీడ గోపి, బచ్చు మారుతి, తలకట్ల గంగారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 08 (జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా, ఎస్సై ఉపేంద్ర చారి తన సిబ్బందితో గ్రామ శివారు వద్దకు వెళ్ళగా ఒక వ్యక్తి బైక్ పై వచ్చి గంజాయి అమ్ముతుండగా అట్టి వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 400 గ్రాముల గంజాయి ప్యాకెట్లను పట్టుకొని సీజ్ చేసి నేరస్థుడైన కుతాడి భరత్ కుమార్, తండ్రి మల్లేశం వేములవాడ చెందినవాడు. ఆతనినీ విచారించగా, గత కొంతకాలంగా గంజాయి త్రాగుతూ గంజాయి సేవించే వారికి గంజాయిని అమ్ముతుండేవాడు, గతంలో గంజాయిలో పట్టుబడి జైలుకు కూడా వెళ్ళినాడు అయినా కూడా తన నేర ప్రవృతిని మారకుండా యధావిధిగా గంజాయికి అలవాటు పడి హైదరాబాద్, ఒరిస్సా ,నుండి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి తీసుకొని వచ్చి, పట్టి గంజాయిని వేములవాడ, సిరిసిల్ల, తంగళ్ళపల్లి ప్రాంతాలలో గల గంజాయి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరకు చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నానని తెలిపినాడు. ఈ క్రమంలో శుక్రవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గంజాయి అమ్మడానికి రాగా అతనినీ ఎస్సై తన సిబ్బందితో చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది అని సిరిసిల్లా రూరల్ సీఐ కె.నాగేశ్వరరావు తెలిపినారు. గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నం



దుకు గాను తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారిని పోలీస్ సిబ్బంది సంపత్, శ్రీనివాస్, నాగరాజులను సీఐ అభినందించారు. తంగళ్ళపల్లి చుట్టుపక్కల గ్రామాలలో ఎవరైనా గంజాయి తాగుతున్న లేదా ఎవరికైనా అమ్ముతున్న అట్టి సమాచారం పోలీసువారికి అందించవలసిందిగా తెలుపుతూ గంజాయికి అలవాటు పడిన లేదా అమ్ముతున్న వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# ట్రాఫిక్ నియమాకల, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**మల్లాపూర్ మే 08 (జనంసాక్షి)**
మండలంలోని గుండంపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా పోలీస్ శాఖజగిత్యాల జిల్లాలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం, సైబర్ నేరాల నివారణ, సామాజిక రక్షణ అంశాలపై ప్రజలకు చేరువ కావడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "పోలీస్ కళాబృందం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మల్లాపూర్ ఎస్సై శ అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో అవగాహన కల్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ మోసాలు, ట్రాఫిక్ నియమాలు, మహిళల భద్రత, మాదకద్రవ్యాల నివారణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యమన్నారు. ప్రజలు పోలీస్ శాఖతో సహకరించి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడాలని ఎస్సై అనిల్ కోరారు. ఈ కార్యక్రమంలో గుండంపల్లి గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, ఉపసర్పంచ్ జెగ్గుల గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వరి ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శించిన డిఆర్డిఓ

**మల్యాల మే 8 (జనం సాక్షి)**
మండలములోని ముత్యంపేట పూజా గ్రామాసంఘం ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను డిఆర్డిఓ రఘువరన్ మరియు అడిషనల్ డిఆర్డిఓ సునీత సందర్శించి రైతులకు ఇబ్బందులు కాకుండా కొనుగోలు సక్రమంగా నిర్వహించాలని తెలపడం జరిగింది లారీల విషయం లో ఇబ్బంది ఉంటె తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిరెడ్డి,ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి,ఎపియం ఎపియం హుస్సేన్, మండల ఎపియం దేవరాజ్,సిసి లు కృష్ణమోహన్,అశోక్, గంగరాజం,రైతులు ఉన్నారు.

# సాలూర పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూరలో సమ్మర్ క్యాంప్

## మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష

**బోధన్, మే 8 ( జనంసాక్షి ) :**
పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూరలో 15 రోజుల వేసవి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి రాజీ మంజుష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పాఠశాలలో కుట్లు, అల్లికలు, ఇండోర్ గేమ్స్, యోగా, ఆర్ట్, వ్యక్తిత్వ వికాసం, చెస్ క్యారం, కథలు చెప్పడం లాంటి అంశాలు నేర్పించబడును కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమము మే 11న ప్రారంభమై మే 25న ముగుస్తుందని కావున మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరు నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఈ వేసవి శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఎంఈఓ రాజీ మంజుష కోరారు.






# జమ్మికుంటలో ఘనంగా స్వామి కంటి దావఖాన ప్రారంభం..

**జమ్మికుంట, మే 8 (జనంసాక్షి):**
జమ్మికుంట పట్టణం లోని శ్రీరామ ఆర్టికల్ డాక్టర్ నాగరాజ్ ,హరికృష్ణ,రాజేంద్రప్రసాద్ ల ఆధ్వర్యంలోహైదరాబాదుకు, వరంగల్ దీటుగా జమ్మికుంట బస్టాండ్ ఎదురుగా స్వామి కంటి దావాఖాన ను శుక్రవారం హుజురాబాద్ డివిజన్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కన్నెబోయిన తిరుపతి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ జమ్మికుంటలోనే నైపుణ్యం కలిగిన వైద్యులు డాక్టర్ అహ్మద్ అలీ మొహ్మద్ తో పరీక్షలు చేపించి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ,30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు,జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వెంగళ హేమంత్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజేశ్వరయ్య డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ చింతల శ్రీనివాస్, జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్,అంజి, నరేందర్, నసీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్, రఘుబాబు, రఘుపతి, రాధాకృష్ణ, గణేష్ తదితరులు హాజరయ్యారు.

# ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించిన ఎంపీడీవో

**బోధన్, మే 8 ( జనంసాక్షి ) :**
సాలూర మండలం ఖాజాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం సాలూర మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ మేరకు కూలీలకు పని కల్పించడంతో పాటు అన్ని వసతులను కల్పించాలని కోరారు. అలాగే ప్రస్తుత ఎండాకాలంలో కూలీలకు మంచినీటి వసతి కల్పించడంతో పాటు నీడ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ చింతం నాగయ్య, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి శైలజ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల దాడిని తీవ్రంగా ఖండించిన బిఆరెస్ నాయకులు

**రుద్రంగి మే 8 (జనంసాక్షి)**



కరీంనగర్ బిఆరెస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి బిఆరెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో రోడ్డుపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు మాట్లాడుతూ...రాజకీయాల్లో సంస్కారం మరిచి వ్యక్తిగత విమర్శలకు దిగడం బండి సంజయ్ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందన్నారు. కరీంనగర్‌లో గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ గూండాలు దాడి చేసి, అక్కడి వాహనాలను ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ దాడుల వెనుక ఎవరి ప్రోద్బలం ఉందో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. బండి సంజయ్ ప్రోద్బలంతో శాంతియుతంగా ఉన్న కరీంనగర్‌ను గూండాగిరి కేంద్రంగా మార్చాలని చూస్తున్న బీజేపీ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని,పార్టీ నాయకులను కార్యకర్తలను కాపాడుకునేందుకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. బెదిరింపులకు భయపడేది బీఆర్ఎస్ కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంటే రెడ్డి,దయ్యాల పెద్దులు,సింగరపు గంగరాజం,ఇర్ణం రాజేశం,కదాసు లక్ష్మణ్,తర్రె తిరుపతి,సింగరపు నవీన్,తదితరులు పాల్గొన్నారు.



# మా కలను సాకారం చేసింది ప్రజా ప్రభుత్వం మందర్న గ్రామ ఇందిరమ్మ లబ్దిదారులు

**బోధన్, మే 8 ( జనంసాక్షి ) :**
ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను నిజం చేసి, మమ్మల్ని సమాజంలో గౌరవంగా నిలబెట్టింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని మందర్న గ్రామంలోని మల్లెపూల దేవ్ భాయ్, సిరిసే పూర్ణిమా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం లబ్ధిదారులు నిర్వహించుకున్న నూతన గృహాలకు గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, సాలూర మండల తహసీల్దార్ నవాజ్ హుస్సేన్, ఎంపీడీవో శ్రీనివాస్ గారు, హౌసింగ్ ఏఈ శివ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి, అశోక్, అనిల్, సర్పంచ్ సావిత్రి గంగాధర్, ఉప సర్పంచ్ శేషే ప్రహ్లాద్, ప్రకాష్, లక్ష్మణ్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులు అధికారులను, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

# కౌశిక్ రెడ్డి నీవెంత- నీ బ్రతుకెంత

### బండి సంజయ్ కాలిగోటికి ఉన్న విలువలేదు

- నీ బ్రతుకే ఒక వివాదం- నీవే వివాదం - హుజురాబాద్ కు వచ్చి నీ నాలుక కోస్తా
- విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి ధ్వజం!!!



**సుల్తానాబాద్,మే 08(జనంసాక్షి) :** వివాదాల పాడి కౌశిక్ రెడ్డి నీవెంత నీ బ్రతుకెంత, నీవే వివాదం, నీ బ్రతుకే వివాదం,ఇంకోసారి బండి సంజయ్ పై కానీ బిజెపి నేతల పై కానీ అర్థం పర్థం లేని విమర్శలు చేస్తే, సహించేది లేదని, నరేంద్ర మోడీ సభ అయిన తర్వాత హుజురాబాద్ కు వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నీ నాలుక కోస్తానని, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాలి గోటికి ఉన్న విలువ నీకు లేదని పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ అంబర్ తింటాడంటూ, అందుకే తన వెంట్రుకలు ఊడిపోయాయి అంటూ, విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. బండి సంజయ్ ఒక సుశిక్షితుడైన కార్యకర్త స్థాయి నుండి మూడుసార్లు కార్పోరేటర్ గా, రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా,ప్రజల చేత ఎన్నికై నేడు అత్యున్నత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉంటూ, నిరుపేదల పక్షాన, హిందూ ధర్మం పక్షాన పనిచేస్తుంటే, నీతిమాలిన రాజకీయాలు చేసి, నేను హుజురాబాద్ఎమ్మెల్యే ఎన్నికల్లో, ఓడిపోతే పురుగుల మందు తాగి చస్తానంటూ, భార్య పిల్లలతో తిరిగి ఓట్లు వేయించుకొని, ఎమ్మెల్యేగా గెలిచావని గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయమంటే, సమాజంలో ఉన్న ప్రజాప్రతినిధులను అధికారులను బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తూ, పబ్బం గడుపుకోవడం చూస్తుంటే, రానున్న రోజులలో నీకు ప్రజలు ఎలాంటి గుణపాఠం చెపుతారో అర్థం చేసుకో అంటూ, హెచ్చరించారు. గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఇలాంటి చెత్త మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు,గంగుల కమలాకర్లు, ఇలాంటి నీచమైన ఎమ్మెల్యే ను ఎందుకు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీని బజార్కు ఈడుస్తున్న పాడి కౌశిక్ రెడ్డి, పార్టీ పతనానికి నాంది పలుకుతున్నారని తెలిపారు. ఇంట్లో గెలిచి రచ్చ గెలవాలన్న సామెత ప్రకారం, పాడి కౌశిక్ రెడ్డి మొదట తన ఇంట్లో గెలిచి, రచ్చ గెలవాలని సూచించారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి చేసిన సిగ్గులేని నీతిమాలిన పనులకు ఇకనైనా స్వస్తి పలకకపోతే, నీవు మాట్లాడడానికి ఇకముందు నీ నాలుకే ఉండదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓట్ల చే ఒక ఎమ్మెల్యేగా గెలిచి ఇలాంటి సంస్కృతికి పాల్పడడం, ఎమ్మెల్యే పదవికి మచ్చ తేవడమేనని, బండి సంజయ్ హిందూ ధర్మం కోసం, హిందువులు సుభిక్షంగా ఉండడం కోసం చివరకు తన ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేస్తుంటే, నీకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. నీ తోటి ఎమ్మెల్యేలు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇలానే ప్రవర్తిస్తున్నారా, అని ప్రశ్నించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో గంగుల కమలాకర్, నీ బి ఆర్ ఎస్ పార్టీని,ప్రజలు ఎక్కడ ఉంచారు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ మేయర్ పీఠాన్ని హస్త గతం చేసేందుకు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు బిజెపి పక్షాన నిలబడ్డారని, అది కేవలం ఒక బండి సంజయ్ తోనే సాధ్యం అయ్యిందని వారు స్పష్టం చేశారు. మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించిందని, రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకుంటామని, కర్రె సంజీవరెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, కందుల శ్రీనివాస్ తమ ఆశా భావాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్, బిజెపి నేతలు మెండే శంకరయ్య, ఏ లవేణి తిరుపతి, దళిత మోర్చా మున్సిపల్ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్, బండారి లత, బెజ్జంకి దిలీప్, వడ్లకొండ శశివర్ధన్, మనోహర్, ఏ నగందుల ఎల్లయ్య,సలిగంటి కొమురయ్య, కొల్లూరి కుమార్, దాసరి చందు, శేఖర్ మాస్టర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆసుపత్రిలో తలసేమియా దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి:** ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా రామగుండం ఏరియా ఆసుపత్రిలో ఘనంగా రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించారు.ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీఎంఓ డాక్టర్ బి.అంబికా మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యంత అవసరమని తెలిపారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా వారికి పునర్జన్మనిచ్చినట్లేనని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని ఆమె తెలిపారు.రక్తదాన శిబిరంలో జివిటిసి మేనేజర్ పి.మాధవరెడ్డి, డిప్యూటీ ఎస్‌ఈ (ఈ అండ్ ఎం) ఎం.వేణుగోపాల్,డాక్టర్ ప్రసన్నకుమార్ పాల్గొని రక్తదాతలను అభినందించారు.యువత, కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్‌రావు, ఆసుపత్రి వైద్య బృందం, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జీడీకే.ఓసీపీ-5ను బంద్ చేయాలి

- ఆర్‌జీ-1 ఏరియాలో మూడు షాఫ్ట్‌లు పెట్టవచ్చు..
- వంద సంవత్సరాలు బొగ్గు తీసినా..ఉత్పత్తి అవుతూనే ఉంటది..
- వేయి మంది డిపెండెంట్లను పెండింగ్‌లో పెట్టారు..
- సింగరేణి యాజమాన్యం తీరు బాధకలిగిస్తోంది..
- విలేకరుల సమావేశంలో హెచ్‌ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్..




**గోదావరిఖని, జనంసాక్షి:** ఉన్న ఫలంగా గోదావరిఖని ఓసీపీ-5ను బంద్ చేయించాలని..సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో మూడు షాఫ్ట్‌లు పెట్టవచ్చని హెచ్‌ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆర్‌జీ-1 ఏరియాలో ఓసీపీ-5కు బదులు నడుస్తున్న బొగ్గు గనుల్లో షాఫ్ట్‌లు పెడితే వంద సంవత్సరాలు బొగ్గు ఉత్పత్తి తీయొచ్చన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను అడుక్కునే పరిస్థితి ఉండదన్నారు.ఒక్కో గనిలో మూడు వేల మంది కార్మికులు విధులు నిర్వహిస్తారని రియాజ్ పేర్కొన్నారు.ఓసీపీ-5లో తీస్తున్న మట్టి కుప్పలతో. గనులను మూసివేసే కుట్ర జరుగుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం తీరు బాధకలిగిస్తుందన్నారు. ఓసీపీల్లో ఓబీ కాంట్రాక్టర్లతో సింగరేణి యాజమాన్యం మిలాఖత్ అవుతుందని, కోట్ల రూపాయలు సంపాదిస్తుందన్నారు. ఓసీపీలను బంద్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇకపోతే పాత వీఆర్‌ఎస్ పద్ధతిని అమలు చేయాలని రియాజ్ సూచించారు.ప్రస్తుతం నడుస్తున్న పద్ధతితో మెడికల్ అన్‌ఫిట్ కావాల్సిన కార్మికులు కాకుండా పోతున్నారని..మెడికల్ అన్‌ఫిట్ కానివారు అవుతున్నారన్నారు. సింగరేణిలో వేయి మంది డిపెండెంట్లను పెండింగ్‌లో పెట్టారన్నారు. తక్షణమే డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. గెలిచిన సంఘాలు.. అధికారులు కోట్లకు పడగలెత్తారని ఆయన ఆరోపించారు.గత సింగరేణిలో ఉన్న గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ కారుణ్య నియామకాలు పెట్టి అమాయక కార్మికుల నుంచి కోట్లాది రూపాయలు గుంజిందన్నారు.ప్రస్తుతం నైని బొగ్గు బ్లాక్ అవినీతి ఆరోపణలతో ఉత్పత్తి ఆగిపోయిందన్నారు.రాజకీయ నాయకులు పోటీపడి లంచాలకు గుంజడానికి ప్రయత్నాలు చేసిందన్నారు.

**సమ్మె అనివార్యం: రియాజ్**

సింగరేణిలో సమ్మె చేయడం అనివార్యమని రియాజ్ అహ్మద్ తెలిపారు.సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఒక్క సమ్మె మాత్రమే అన్నింటికి పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు.13 కార్మిక సంఘాలు ఒక్కటై సమ్మెకు దిగితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. గుర్తింపు సంఘంగా ఉన్న ఎఐటీయూసీ సమ్మె విషయంలో దొంగనాటకాలాడుతుందన్నారు.కార్మికులపై ప్రేమ.. సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అన్ని కార్మిక సంఘాలను ఏకం చేయాలని రియాజ్ డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఆర్‌జీ-1 హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షులు ఆరెల్లి పోచం, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ



**ఎల్లారెడ్డిపేట, మే 08, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని జై సేవాలాల్ తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పడగా శుక్రవారం నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం సర్పంచ్ భూక్య రజిత సంతోష్ భూమి పూజ చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనం కోసం ముగ్గు వేశారు. నూతన గ్రామపచాయతీకి భవనం మంజూరు చేసిన ప్రభుత్వానికి సర్పంచ్ రజిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, తండా పెద్దమనుషులు, శ్రీనివాస్, ఏఈ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను తీర్చాలని ఎన్పీడిసీఎల్ ఏడికి వినతి



**ఎల్లారెడ్డిపేట, మే 08, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని విద్యుత్ సమస్యలపై ఎన్పీడిసిఎల్ ఏడికి శుక్రవారం గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ వినతి పత్రం సమర్పించారు. గ్రామంలోని లూస్ లైన్లు క్లియర్ చేయాలని, విరిగిన, వంగిన విద్యుత్ పోల్‌ల స్థానంలో నూతన పోల్‌లను ఏర్పాటు చేయాలని, గ్రామంలో ఎక్కడెక్కడ విద్యుత్ సమస్యలు ఉన్నాయి అనే సమస్యలపై ఖచ్చితమైన సమాచారం ఇస్తూ వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ఏడి మాట్లాడుతూ విద్యుత్‌కు సంబంధించి సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నవి అనేది కులకషంగా వివరించి మాకు విన్నవించడం అభినందనీయమని తక్షణమే ఇట్టి సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, పొన్నాల వెంకటేష్, పిల్లి కిషన్‌లు పాల్గొన్నారు.